NO. REGD.M. 3152 వెల 2 అణాలు ESTD 1930.

జమీన్‌రైతు

THE ZAMIN RYOT, NELLORE

సంపుటి — 24
సంచిక — 21
★
23—5—52
శుక్రవారం

మేనేజింగ్ ఎడిటరు: నెల్లూరు వెంకటామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

త్వరలో రాజాజీప్రభుత్వంచే కంట్రోళ్లసడలింపు?

లెవీపద్ధతిన ప్రాక్యూర్‌మెంటు: రేషనింగ్ పట్టణాలసంఖ్య తగ్గింపు!

'వీలైనంత త్వరగా, వీలైనన్ని నిత్యావసర వస్తువులపై, వీలైనంత హెచ్చుగా కంట్రోళ్లు రవాణానిర్బంధాలు తొలగించటం' కృషీకార్ ఆశయం. వారి పార్టీ ఎన్నికల ప్రణాళికయన్నా, యితరపక్షాల ఎన్నికల ప్రణాళికలన్నా ముఖ్యమైనభేదం ఇదొకటే. కంట్రోళ్లవల్ల ప్రజలలో చెలరేగిన అసంతృప్తిని కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి కమ్యూనిస్టులు ఒకసాధనగా వినియోగించుకున్నారేగాని. కంట్రోళ్లు రవాణా నిర్బంధాలు, రేషనింగులపట్ల వారివైఖరి యిది యిదమని స్పష్టంగా ప్రకటించలేదు. స్పష్టంగా చెప్పాలంటే, ధాన్యం ధరలు తగ్గించాలని, రేషనింగు, కంట్రోళ్లూ వుండాలనీ వారు చెప్పవలసియుండెడి. కాని ఆమాట చెప్తే, ఎన్నికలలో ఎదురౌతుందనే ఆలోచనతో, తమ కార్యక్రమాన్ని, ఆలోచనలను దాచిపెట్టకుండా కంట్రోళ్లవల్లకలిగిన అసంతృప్తినే ప్రచారసాధనముగా-ప్రజలనమాయచేసి కొన్ని-విజయంసాధించుకున్నారు కమ్యూనిస్టులు!

ఎన్నికల అనంతరం కృషీకార్ పార్టీ ముఖ్య మంత్రివర్గము రాయబారంపెట్టి "కంట్రోళ్ల, సడలింపు" విషయమై సాకల్యంగాచర్చించి కంట్రోళ్లవల్ల కల్గుతూన్న అవస్థలను నచ్చచెప్పారు.

ముఖ్యమంత్రి రాజాజీకూడ, వాస్తవిక దృక్పథంతో, కంట్రోళ్లవల్ల కలుగు అవస్థలను, ప్రజలకుకల్గు కష్టాలను గుర్తించినవారు కాబట్టి కంట్రోళ్ల తొలగింపువిషయమై సానుభూతితో ఆలోచిస్తున్నారు.

మొన్న 21 తేది బుధవారం ఆహారసరఫరా ఉద్యోగుల సమావేశంఒకటి సెక్రెటేరియట్‌లో

మాట!

ప్రభుత్వం రేషనింగు ప్రాంతాలపట్ల తన బాధ్యతలను నిర్వర్తించుటకు వీలుగా, లెవీ పద్ధతిన సేకరించి, తనకు రావలసిన ధాన్యం అని మాత్రం వసూలుచేయగలదనీ తెలుస్తున్నది. ఈ పద్ధతిని ఆచార్యరంగాగారుకూడ బలపరిచారు.

కంట్రోళ్ల సడలింపువల్ల ఆహారపదార్థాల ధరలు కొంతగా పెరుగగలవనీ, వ్యాపారులు, దళారీలు నిల్వచేసి, ప్రజలను మాడ్చివేయగలరని కొందరంటారు. ఇదేకారణాన కంట్రోళ్లు

కేంద్రమిచ్చే ఆహారసబ్సిడీలు రద్దయిన కారణాన ధాన్యంధరలు పెరిగిన బస్తీలలో మాత్రం నోరుగల పార్టీలన్నీ చేరి. కార్మికులను రెచ్చగొట్టి సమ్మెలు - సత్యాగ్రహాలు - ఆందోళనలు సాగిస్తున్నారు ధరలతగ్గింపుకు. తగ్గించే విషయమై కేంద్ర ఆహారమంత్రి కిద్వాయి ఆలోచిస్తున్నారట. కార్మికులకు కాస్త కష్టం కలిగేవరకే యింతగా నోరుపెట్టుకుని ముందుకు వచ్చిన వీరంతా రైతులనోరుకొట్టి, గిట్టుబాటు గాని ధరలకే వారిధాన్యాన్ని కొల్లగొట్టబడిన కాలంలో యేంచేశారు? వారి రైతాంగప్రేమ యిప్పుడు కమ్యూనిస్టులలోనే బయటపడటం లేదా? మన రైతులుకూడ యింత త్వరగా కండ్లుతెరచి, ఎవరు మిత్రులో ఎవరు శత్రులో గ్రహించితే అంత మంచిది.

చందా ఎగ్గొట్టిన పెద్దలు

వేమూరి కోటయ్యశెట్టిగారు,
తలుపూరుపాడు,
సంగంపోస్టు,

ఆర్యా,

మీరు కోరినప్రకారం పత్రిక పంపాము మీనుండి రావలసిన రూ 10–15–0 లకు 11 వాయిదాలు, 5 వి. పి. లు వ్రాశాము. ఈ చందాకొరకు తమను అడిగి అడిగి విసిగిపోయింది. వార్తాపత్రికలు తెప్పించుకొని, ఈవిధంగా చందా యెగ్గొట్టడం మీలాంటివారికి భావ్యంగాదు. దయచేసి ఇప్పటికైనా చందాను పంపవలసిందిగా కోరుచున్నాము.

—మేనేజరు - జ॥ రై॥

మెట్టతాలూకాల కుపయుక్తమగు ప్రణాళిక నన్వేషించాలి

జిల్లాకాంగ్రెస్ పునరుజ్జీవనకు సూచనలు



నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 16 తేది కో ఆపరేటివ్ బ్యాంకుభవనంలో జరిగిన జిల్లా కాంగ్రెస్ సాధారణసభ్యుల సమావేశంలో మాజీ అధ్యక్షుడు ఏ. సి. సుబ్బారెడ్డిగారు అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవంగా జరగడం బాగుంటుందని, ఈ సమయంలో జిల్లా కాంగ్రెస్ నాయకత్వం గోపాలరెడ్డిగారు వహించాలని కోరగా అధ్యక్షతకు గోపాలరెడ్డిగారిపేరు, కార్యదర్శిత్వానికి శ్రీ బెన్నెలకంటి రాఘవయ్యగారిపేరు సూచించగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కార్యవర్గ నిర్మాణబాధ్యత గోపాలరెడ్డిగారికి వదిలిపెట్టబడింది. బహుశా గోపాలరెడ్డిగారు మద్రాసునుండి 26 తేది తిరిగివచ్చిన పిమ్మట కార్యవర్గంపేర్లు ప్రకటించవచ్చు.

* * *

మేమిదివరలో పలుసార్లు తెలియచేసినట్లు ఈ క్లిష్టసమయంలో జిల్లా కాంగ్రెసు నాయకత్వాన్ని గోపాలరెడ్డిగారు అంగీకరించడం ముదావహం. 1946లో జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగావుండి, ఆర్థికమంత్రిగా రెడ్డియార్

(తరువాయి 4 వ పేజీలో)

కమ్యూనిస్టులు రైతులకు మిత్రులో, కార్మికులకాపులో తేలిందీవారంలో!

జరిగింది. ఆ సమావేశంలో అన్ని దృక్కోణాలనుండి 'కంట్రోళ్ల తొలగింపు' సమస్యను పరిశీలించారని, సర్వత్రవ్యాపంగా పెద్దపెద్ద పట్టణాలలోమాత్రం రేషనింగ్ వుంటుందనీ, ఇతర పట్టణాలలో రేషనింగ్ ఎత్తివేయబడగలదనీ తెలుస్తోన్నది.

మరియు రాష్ట్రాన్ని రెండు, మూడు 'జోను' లుగ విభజించి, ఆయా జోనులలోని ప్రాంతాలమధ్య రవాణా నిర్బంధాలులేకుండా చేస్తారట. అంటే ఆయాజోనులలోని గ్రామాల మధ్య స్వేచ్ఛా వ్యాపారం జరుగవచ్చునన్న

యెత్తివేయకూడదని వాదిస్తారు కమ్యూనిస్టు లాటిగాకలవారు!

కానీ దొంగనిల్వలను, అక్రమనిల్వలను, అధిక లాభాలను ప్రజా సహకారంతో ప్రభుత్వం అరికట్టవచ్చును. రైతాంగంలో వ్యాపారులుప్రజా సేవయున్నారై పనిచేసేట్లు ప్రభుత్వమూ, ప్రజలూ చేయవచ్చు. ప్రభుత్వ అధికారుల మనస్తత్వంలో మార్పురావాలేగాని, అదొకపని? ఆ మనస్తత్వంలోనే మార్పుతెస్తున్నారు రాజాజీ. కావునే ప్రజాదృక్పథంతో కంట్రోళ్ళసడలింపును ఆలోచనచేస్తున్నారు.

'జమీన్‌రైతు' చందా తగ్గింపు

సం॥రం చందా 6–8–0 :: విడిప్రతి 0–2–0

1–5–1952 తేదినుండి "జమీన్‌రైతు" సంవత్సరచందా పదిరూపాయల నుండి రూ 6–8–0 లకు తగ్గించాము. విడిపత్రిక 0–2–0 లు. పది రూపాయలచందా ఇదివరకు చెల్లించినవారికి మే 1 వరకు 10 రూపాయల చొప్పున, అప్పటినుండి 6—8—0 వంతున లెక్కకట్టబడును. మే 1 నుండి చెల్లించేవారు రూ 6–8–0 లు మాత్రం చెల్లించవలెను. పాఠకులు చందా మార్పును గమనించి, విరివిగా చందాదార్లుగా చేరి పత్రికను ప్రోత్సహింపప్రార్థన.

—మేనేజింగ్ ఎడిటరు – జ॥ రై॥

చిత్రజగత్

మల్హార్

వెండితెరపై వినోదావారి కన్యాశుల్కం!



మళ్ళీ సెన్సార్ అవుతున్న 'రాజేశ్వరి'లో గుర్రపుస్వారి చేస్తున్న శ్రీరామమూర్తి

గురజాడవార్కి, అప్పారావు కవీంద్రుడు రచించిన 'కన్యాశుల్కాన్ని' వినోదా అధినేత డి. యల్. సెల్యులాయిడ్ లోకి ఎక్కించబోతున్నాడు. సముద్రాల రాఘవాచారి దీనికి దర్శకత్వాన్ని నిర్వహిస్తారట. మొట్టమొదట దర్శక పితామహుడు హెచ్. యం. రెడ్డి దీన్ని తీద్దామనుకున్నాడు. అంతకు ముందే డి. యల్. కన్యాశుల్కం హక్కుల్ని కొనివుండడంవలన ఆయన దీన్ని వదులుకోవలసి వచ్చింది.

ఇది చాలా గొప్ప నాటకం. ఇందులోవున్న పాత్రలు సజీవమైనవి. సహజంగా నటించగల శక్తివంతమైన ఆర్టిస్టులుమాత్రమే ఆపాత్రలను మెప్పించగలరు. అగ్నిహోత్రావధానులు, రామప్పంతులు, లుబ్ధావధానులు, మధురవాణి, కరటకశాస్త్రి, బుచ్చమ్మ, గిరీశం మొదలైనపాత్రలు 'ఫేవరిటిజానికి' బలిఅయిపోకుండావుండాలి. ఈగ్రంథాన్ని సెల్యులాయిడ్ లోకి ఎక్కిస్తున్నామని మురిసిపోవడంకాదు కావలసింది. కీర్తిశేషుడైన ఆగురజాడవార్కి ఆత్మ ఆలోకంలో కించపడకుండా, ఆ నాటకరాజంయొక్క విలువని చిత్రంద్వారా నిరూపణ చెయ్యకుండా, సాహితీకారంగాల్లో విశిష్టతని అర్జించిన 'కన్యాశుల్కాన్ని'-మానకోసం, పెద్దకోసం చకచకా తయారుచెయ్యకుండా దానిగౌరవాన్ని కాపాడవలసిన బాధ్యతని నిర్మాతలు బాగా గుర్తించాలి.

కీ॥ శే॥ గురజాడ అప్పారావు పంతులులాంటివాళ్ల రచనలు – సినిమా వ్యక్తులకే పాలభప్రాధ్యాలు కావు. డి. యల్. సారథ్యంక్రింద 'కన్యాశుల్కం' ఎటువంటిరూపును సంతరించుకుంటుందో! భమిడిపాటి కామేశ్వరరావు, మునిమాణిక్యం నరసింహారావు, చందిక శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, చిల్లారిగుల శివశంకరశాస్త్రి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, విస్సా అప్పారావు, మొక్కపాటి నరసింహశాస్త్రి, జయంతి గంగన్న, వేదులపల్లి కృష్ణశాస్త్రి, మొదలైన ప్రముఖులు కన్యాశుల్కాన్ని బాగా మథించినవారు.

● తరువాత 7 పేజీలో

తాజాకలం

రాజ్ కపూర్ కుటుంబ చిత్రం

● రాజ్ కపూర్ దర్శకత్వంకింద నిర్మించబడే చిత్రంలో చిన్న ఆవారాగా రాజ్ కపూర్ తమ్ముడు నటించాడు. అతనేపెద్ద ఆవారాగా నటించాడు. అతనితండ్రి ఆవారా తండ్రిగా నటించాడు. అతని తాత న్యాయాధిపతిగా నటించాడు. రాజ్ కావలసిన ప్రేమ పాత్రకూడానటించాడు. ఇంతమంది నటించిన ఈ ఫేమిలీ చిత్రం మార్చి మాసాంతం వరకూ 31 లక్షల రూపాయిల్ని మొదటి రన్ లోనే గడించివేసింది.

● మొన్న జరిగిన అందాలరాణి పోటీలో, ఇదివరకు మూడోదిగా, మిస్ ఇండియాటైటిల్ దేవ్ పరిస్థితిని అలంకరించిన ఎక్స్ మేయర్ పాటిల్ కూతురు ప్రథమస్థానాన్ని పొందింది. ద్వితీయస్థానంలో ఆంధ్రకు చెందిన మిస్ సూర్యకుమారి ఎన్నుకోబడింది. హిందూదేశ సుందరీమణులలో ఆంధ్రులకు ద్వితీయస్థానాన్ని తీసుకువచ్చిన సూర్యకుమారికి మా అభినందనలు.

● రాజ్ కపూర్, మూడు భాగాలచిత్రం బొంబాయిలో షూటింగ్‌లోవుంది. దీనితోబాటు తెలుగుపాటలు రాయడంకోసం ఆంధ్ర బొంబాయిలో మకాంపెట్టాడట. కేవలం హిందీ పాటలే కాకుండా ఈ చిత్రంలోనిపాటల్ని తెలుగులోకూడా లతామంగేష్కర్ పాడుతుందని అధికారవర్గాలు తెలుపుతున్నాయి. రాజ్ కపూర్ యీ కొత్తచిత్రాన్ని ఆవారా కంటె సుందరంగా నిర్మించడానికి గొప్పగా కృషి చేస్తున్నాడట.



ప్రశ్నోత్తరావళి

అన్ని ప్రశ్నలు సినీ ఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్ రోడ్డు మద్రాసు 17 అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్ర పరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను. —సం. జ. రై

కె. యస్ నాయుడు ఒప్పేరు

ప్ర: 'స్త్రీహృదయం'లో, నాగేశ్వరరావుకన్న 'ఆడజన్మ'లో రామశర్మ బాగానటించాడనుకుంటా. కదండీ?

ఉ: కాదుబాబూ! రెండూ రెండే.

జి. యస్. మూర్తి తెనాలి

ప్ర: మీకు దర్శిస్తాను, బహుమంచి చిత్రం తియ్యగలరూ?

ఉ: మీ బాగుండడం మీకిష్టంలేదూ!

ప్ర: 'పరమానందయ్య శిష్యులు' చిత్రాన్ని అరవంలోకి డబ్ చెయ్యడం ఎంతవరకు వచ్చిందండీ?

ఉ: శివరావు ఎక్కడను, ఏం చేస్తాడో, ఏం చెయ్యడో అతనికే తెలియదాయె. ఇంతకీ పరమానందయ్యకి అరవశిష్యులుంటారంటేనే దూరం వుంటోంది! నాలికున్న శివరావు, ప్రస్తుతంచేస్తున్న కొత్త ప్రయత్నం మాస్తూంటే పరమానందయ్యని అరవశిష్యులకి ప్రస్తుతం పంపకుండా బస్టీలో కట్టేట్టున్నాడు సుమీ!

వెంకోబాచారి కె. వేదాయపాలెం

ప్ర: టెక్నికలర్ ఛాయాగ్రహణంలో, మన దేశ ప్రకృతి, వాతావరణం శోభాయమానంగా వుండడానికి అవకాశంవుందా? లేదా?

ఉ: లేకేం! బోలెడుంది. మన అరటిచెట్లు, రంగురంగుల, రకరకాలపూలు; పడవలు, బుట్టలు, పిట్టలు, పక్షులు, గుట్టలు, మేఘాలు మొదలైన వీటన్నిటినీ టెక్నికలర్ కెమెరా, ఎంతో సహజంగానూ, చక్కగానూ రికార్డుచేసింది. 'ఆ రవర్' చూడండి మీకే తెలుస్తుంది.

కె. నరసింహమూర్తి వడుగుపాడు

ప్ర: ప్రకాష్ కంకర్ పిక్చర్స్ నిర్మాత కంకరరెడ్డి మళ్లీ చిత్రంతీస్తాడని విన్నాను. ప్రయత్నాలు ఎంతవరకూ వచ్చాయండీ? ఆయన అడ్రెస్ తెలియజేస్తారా?

ఉ: హాతెక్స్! మళ్లీ పిక్చరా? మాయాపిల్ల విడుదలతో మెడ్రాస్ నుంచి మాయమైపోయాడు. అంతవరకే నాకు తెలుసు ఆర్టిస్టులకు, జర్నలిస్టులకు, ఇది

● తరువాత 7 వ పేజీలో

నూటికి 6 ఓట్లురాని కమ్యూనిస్టుల ప్రగల్భాలు

మద్రాసులోగూడా ప్రజావిశ్వాసాన్ని పొందలేక కాంగ్రెసుపై నీచప్రచారం!

ఇటీవల దేశమంతటా జరిగిన రాష్ట్ర శాసన సభల జనరల్ ఎన్నికలలో ఆయా పార్టీలకు వచ్చినవోట్ల వివరము యీ క్రిందనిస్తున్నాం. అన్ని పార్టీలకన్నా పెద్దపార్టీ గానేగాక, యెక్కువ వోట్లను సంపాదించిన కాంగ్రెస్‌ను, మొత్తం పోలయిన వోట్లలో నూటికి ఆరు వోట్లుగూడ పొందలేకపోయిన కమ్యూనిస్టులు ప్రతిఘాతుకశక్తుల పక్షం అంటారు! బహుళప్రజానీకముయొక్క అభిమానాన్ని ఎన్నికలలో చూరగొన్న కాంగ్రెస్ ప్రతిఘాతుకశక్తుల పక్షమెట్లవుతుందో దురూహ్యంగావుంది.

అహంభావంతో మన ప్రకాశం గారు "ప్రకాశమే ప్రజ, ప్రజే ప్రకాశం" అనిఎలా బోర్లపడ్డారో, అదేవిధంగా బహుళ ప్రజానీకాన్ని ఈవిధంగా మోసగించుతూన్న కమ్యూనిస్టులనుగూడ ఆ ప్రజలే బోర్లదొయ్యకపోరు.

ఓటింగ్ వివరాలు

పార్టీ పేరు	పోలుచేయు బన్న వోట్లు	మొత్తం పోలైన ఓట్లలో 100 కి ఎన్నివోట్లు?	గెలుచుకున్న స్థానాలు
కాంగ్రెస్	4,39,50,265	42 34	2,247
సోషలిస్టు	1,00,72,316	9 70	125
కమ్యూనిస్టులు, వారికలగాపులగం	54,63,338	5 25	147
కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ	52,91,777	5.10	77
జనసంఘం	29,17,830	2.81	38
నిమ్న జాతులసమాఖ్య	18,08,742	1 74	12
రామరాజ్యపరిషత్తు	12,61,135	1.21	32
కృషికార్ లోక్‌పార్టీ	11,26,288	1 08	23
హిందూమహాసభ	8,58,899	0.83	20
ఇతర చిల్లరపార్టీలు	90,75,972	8.74	285
స్వతంత్రులు	2,19,74,210	21.17	326
మొత్తం	10,38,00,772	99 97	3,280

అమెరికా అంటే హడల్!

ఇండియా పార్లమెంటులో, అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ప్రసంగంపై జరిగిన చర్చలో ఇండియా - అమెరికన్ సాంకేతిక సహాయం ఒప్పందంలో చేరిపోతూన్నదని ఆరోపిస్తూ "కడప సామ్రాజ్యవాద పార్లమెంటు నిర్వాహకుడైన శ్రీ యస్. కె. జే గూడ అమెరికా "స్" అన్నాడు ఒక కమ్యూనిస్టు పార్లమెంటు మెంబర్!

అమెరికా అన్నా, అమెరికన్ సహాయమన్నా అంతహడల్ దేనికో! యింతకు అసలు ఆ "జే" గారు భంగీయుడే గాని అమెరికన్ కాదుసుమా! ప్లానింగ్ మంత్రి గుల్జారీలాల్ నందా లేచి సామ్రాజ్యవాద ప్రతినిధుల వివరణలో మనం అమెరికా తలవొగ్గవలసిన అవసరమే లేదని సభ కెరుకపరచారు.

మద్రాస్ రాష్ట్రంలో ఓటింగ్ వివరం

కాంగ్రెస్	70,00,203
సోషలిస్టు	13,12,077
కె. యం. పి.	17,60,724
కమ్యూనిస్టు	25,91,923
నిమ్న జాతులసమాఖ్య	3,48,226
జనసంఘం	20,082
రామరాజ్యపరిషత్తు	114
హిందూమహాసభ	24,617
కృషికార్	6,28,894
ఫార్వర్డుబ్లాక్ (మార్క్సిస్టు)	1,38,208
ఫార్వర్డుబ్లాక్ (రివల్యూషనరీ)	15,438
రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ	2,199
యితరపార్టీలు	12,91,368
స్వతంత్రులు	48,39,743
మొత్తం	1,99,74,801

మద్రాసురాష్ట్రంలోగూడ ఎక్కువ శక్తిలో కాంగ్రెసు పక్షమే నెగ్గింది. మొత్తం పోలైనఓట్లలో నూటికి 35 కు పైగా కాంగ్రెసుకే వచ్చినాయి. కాంగ్రెసును ప్రతిఘాతుకశక్తుల పార్టీగా చిత్రించి ప్రజలను గారడీచేయజూచే కమ్యూనిస్టులకు మొత్తం పోలైన ఓట్లలో నూటికి 13 వంతులుగూడ రాలేదు. కాన కమ్యూనిస్టులు కాంగ్రెసును ప్రజాద్రోహి అనటం అంటే గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినట్లు అపహాస్యమైనదిగాకరా!

ఇష్టాగోష్ఠి ★★★ ★★★ కోలనార్

చైనా రష్యాసహాయం పొందొచ్చు!

కాని అట్లే ఇండియా అమెరికాసహాయం పొందితే జాతివిద్రోహమా?

'అలవాటుకొని బ్రాహ్మణుడు అవుపోసన పడితే జాతివిమోహాలన్నీ కాలిపోయాయట.' అట్లాగే కొత్తగిరిజనుగాడు పార్టీదైనకడు. లేలా పాలో లేకుండా, లేధిమెంట తిరుగుతూ నేవుంటాడు!

కమ్యూనిస్టుగాకపోయినా, కమ్యూనిస్టు పాగ ద్రవుడిగా ఛటాకీలాగా అంతే! గలాటాలు, అర్థంపర్థంలేని అపభ్రంశపు పలుకులతో, ఒకరు రష్యా భూతలస్వర్గమంటే, అదేమిటి?... అసలు అదేస్వర్గం, అక్కడే గోలం దుడుకొంపులే లేవి అంటాడింకొకడు. యీ ఛటాకీలాటే ప్రమాదం. తెలిసిన శత్రువుకన్నా, తెలియని స్నేహితుడే ప్రమాదం. స్నేహితుడుగదా అని అతడు చెప్పేదానికల్లా తలయూగుతాం; అదే చేటు! యుద్ధకాలంలో శత్రువుల ప్రకటనల కన్నా, వదంతులు వ్యాపింపజేసే వదంతులే యెలాప్రమాదకరమో, అదేవిధంగా యీ తెలియని స్నేహితుల విజ్ఞప్తులుగూడ ప్రమాదకరం!

వదంతులు, విజ్ఞప్తుల ప్రభావంఏమిటో ధృత్తిగా తెలుసుకున్నామనగాలక్ష్యే, కమ్యూనిస్టు రాజ్యాలలో ప్రతిఘాతుకశక్తులు వదంతులు గాని, విజ్ఞప్తులుగాని, ధ్రువీకరణంగాని చిత్రవధాపాలౌనియులను శిక్షలుగా భాసింపాయి.

రష్యా చైనాలు రెండూ కమ్యూనిస్టు రాజ్యాలు, అందులో రష్యా చైనా వాడి అన్నయ్య. రష్యా చైనాకు యెన్నోవిధాల సహాయపడ్డదనీ, రష్యానుంచి చైనా యెంతో నేర్చుకున్నదనీ చైనీయులే అంటున్నా, కాదు అంటారు మన ఛటాకీలు! అదే మహోద్యం!

•• •• ••


శ్రీ వి. కె. ఆర్. వి. రావ్ ఒక ప్రముఖ అర్థశాస్త్రవేత్త. కాని వ్యాకరణస్వకప్పినట్లుంది యిటీవల వారంటే అవిధంగా ఛటాకీల పాగ ద్రతలం పొగడదాయం!

అమెర్య ప్రపంచవ్యవహారాలకమిటీవారిలా ఇండియన్ కౌన్సిలులో ఉపన్యసిస్తూ, అన్ని వ్యవహారాలు కనబడుతున్నాగా తెలిసినవాడులా ఆయన అన్నమాటలివి.

"పెకింగ్ (చైనా) మాస్కోను (రష్యా) ఇష్టప్రియమైనచేయగలదు గాని చైనాపైరష్యా ప్రభావం యేవిధంగాను, యే రూపాలోను సాగదు" (మా. ఆంధ్రప్రభా 3-5-52)

అతనికంటె ఘనుడు ఆచంట మల్లన్న. 'అతడో పులిఅంటే ఇతడో తోక' అనేరకంగా వి. వి. ప్రసాద్ దానికి కలగలా

● కొరటి ధి.క పేటీరా



గమనిక

తుపానువల్ల కరెంటులేక పత్రిక ఒక్కరోజు ఆలస్యంగా, 24 తేది, ప్రకటింపవలసి వచ్చింది. పాఠకులు దీనిని గమనించగోరుతాము.

నం॥ జ॥ రై

—

జమీన్ రైతు

23—5—1952 :: శుక్రవారము
శ్రీ నందన, వైశాఖ బహుళ అమావాస్య

ఆహార సబ్సిడీలు

—

దేశంలో యేర్పడిన ఆహారకొరత కారణంగా, విదేశాలనుండి అధిక ధరలకు ఆహారపదార్థాలను దిగుమతిచేసుకొని, వాటిని చవుక ధరలకు రేషనింగ్ బస్తీలలోని వినియోగదారులకు సప్లయిచేయటంవల్ల కేంద్రప్రభుత్వం షుమారు 80 కోట్ల రూపాయలు నష్టపడవలసి వస్తున్నది. గత ఐదేండ్లకాలంలోను ఆహారసబ్సిడీల ఖాతాన యీ విధంగా నాల్గయిదువందల కోట్లరూపాయల ప్రజాధనాన్ని, బస్తీ ప్రజలకై వెచ్చించవలసి వచ్చింది.

దేశాన్ని ఆహార విషయంలో స్వయంపోషకం చేయాలనే దీక్షతో వుండిగూడ, తప్పనిసరియై యేటేటా యీ విధంగా నూరుకోట్ల రూపాయలను బస్తీప్రజలకొరకే ప్రభుత్వాదాయంలోనుంచి వెచ్చించుకొరా రావటంవల్ల ఆహార స్వయంపోషకత్వాన్ని సాధించే నూతన ప్రాజెక్టుల నిర్మాణము, అధికాహారోత్పత్తి ప్రణాళికలు ముందుగొతిగా నడువవలసివచ్చింది.

ఎంతకాలమని యీవిధంగా కాలంగడిపేట్లు? కావున ఏమైనాగాని, కాస్త కష్టమేఅయినా, బస్తీప్రజలకు కొంచెం నష్టమేఅయినా, ఈ ఆహార సబ్సిడీలను నిలుపుదలచేసి, ఆహార ప్రాజెక్టుల నిర్మాణకార్యకలాపాలను మరింత పెంచుటకు కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. కాని ఆందోళనే ధ్యేయంగాగల రాజకీయపక్షాలవారు కంటకులై, బస్తీప్రజలను రెచ్చగొట్టుతున్నారు. ప్రజలకు చవుకగా ఆహార పదార్థాలు లభింపజేయవలసిందే. కాదనేవారెవరు గలరు? కాని దానికొరకై జాతియావత్తున్నూ ఆహార స్వయంపోషక లక్ష్యాన్నిగూడ వదలుకొని, యింకా విదేశీధాన్యాల కైవారికల సించేనా? అందువల్లనే తాత్కాలికంగా కాస్త కష్టమేఅయినా, జాతి అంతటి లాభక్షేమాల దృష్ట్యా యీ సబ్సిడీలు తొలగించి, నూతన ప్రాజెక్టుల నిర్మాణ కార్యకలాపాలను చురుకుగ సాగింప నిశ్చయించింది ప్రభుత్వం.

కేంద్రం ఆహారసబ్సిడీలతోనిమిత్తంలేకుండా ప్రాంతీయప్రభుత్వాలు ప్రాముఖ్యంటును హెచ్చుచేసి చవుకధరలకు ఆహారపదార్థాలు లభింపజేయ వీలవునా అని ఆక్షేపిస్తున్నాడు నూతన ఆహార మంత్రి కిద్వాయ్. అవశ్యకంగా అధికతరధాన్యమును ప్రాంతీయప్రభుత్వాలు రైతులకు! ఆదనపు బోనస్ఇచ్చినా, కేక ప్రాంతీయప్రభుత్వంధర పెరిగించెంగా పెంచినా, అది సాధ్యంగా కలదు; అంతేగాక నమ్మందు అధికోత్పత్తికి గూడ యెంతో దోహదకారికాగలదు.

కాన యీవిషయమై ఇట్లాలోచింపదగునేగాని, ఇంకా విదేశాలపైఆధారపడే విదేశీధాన్యాల సబ్సిడీపట్ల దృష్టిలగ్నంచేయటం ఒకవిధముగా జాతీయవిరోధాన్ని అనుభవించకలదు. ——

పెళ్లిళ్ల పురాణం

చిత్రగుప్తుడు

సవరణ

జమ్మలపాలెం, సోమశిలపు రామచంద్రారెడ్డిగారి కుమారుడు శంకరరెడ్డిగారికిన్నీ, ఆయన మేనకోడలు, అడపాల అబ్బిరెడ్డిగారి మూడవభార్యయొక్క ప్రథమ కుమార్తె శ్రీ కౌసల్యాదేవిగారికిని, ఈ నెల 11 తేది నెల్లూరులో జరిగిన వివాహ సందర్భంలో అడపాల వారి బంధువర్గమెవ్వరూ వచ్చినట్లులేదని ప్రకటింపబడింది. అది పొరపాటు. అబ్బిరెడ్డిగారి సోదరులు, యితర బంధువర్గమువచ్చి చక్కగా కలిసిమెలిసి వ్యవహరించారని తెలుస్తున్నది.

కోర్టు వ్యవహారాలవిషయంలోగూడా రాజీ పడ్డారనీ, కోర్టులో నిలువవుండేది అడపాల సోదరులమధ్య, మూటివారిమధ్యవుండే వ్యవహారమేగాని, ఈ పెండ్లికుమార్తెకు సంబంధించినదికాదనీ, అయితే ఆ వ్యవహార పరిష్కారాన్నిబట్టి యీ పెండ్లికుమార్తె, ఆమె సోదరిగారల ఆస్తినిర్ణయంగూడా పరిష్కారమౌతుందనీ తెలుస్తున్నది.

పిరిది జమ్మలపాలెంగాని, సోమశిలప్పాడు కాదని పాఠకులు గమనింతురుగాక.

* * *

తాళ్లపూడి పెండ్లి

శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డిగారి మేనమామ,స్వర్గీయ తిక్కవరపు సుబ్బరామరెడ్డిగారి పుత్రుడు బాలకృష్ణారెడ్డిగారికిని, కాగొల్లపాడు నెల్లూరు ఆదినారాయణరెడ్డిగారి ప్రథమకుమార్తె చి॥ సౌ॥ అనసూయాదేవికిని, 16-5-1952 తేదిన తాళ్లపూడిలో వివాహము జరిగినది. కట్నం దాదాపు 40 వేలు వున్నట్లున్నది.

రమరు సమానులో, హెచ్చుపాయిలోవున్న వారితో కాకలెవని కోరడంవల్లనే యీ మితిమించిన వరకట్నాలబాధ హెచ్చుచున్నది. అట్లాకాకుండా చెన్నారెడ్డి బలరామిరెడ్డిగారికతెలివిగల్ల, గుణవంతుడైన యే పేదపిల్లవానిన్నైనా విద్యకోసహాయపడి అతనికిచ్చి వివాహం చేస్తే యెంతబాగుండునో చూడండి. అడపాల వెంకటకృష్ణారెడ్డి వంటివారు యెంతయిచ్చినా సరవారేదుగాని, ఆడపిల్లకాయలుగల ఆదినారాయణరెడ్డి వంటివారు, ప్రతిబిడ్డకు హెచ్చుమొత్తాలు చెల్లించాలంటే యెంతభారంగావుంటుందో గమనించండి.

* * *

శ్రీ రెబవాడ గోపాలరెడ్డి, రామచంద్రారెడ్డిగారలు మరిముగ్గురు, ఒక సంఘంగాఏర్పడి వివాహ సంస్కరణలకు పూనుకొని సమాజభారాన్ని తగ్గించడానికి ప్రయత్నించడంఅవసరం.

చదువుకునే విద్యార్థులు ఒకటిగాచేర్చి, అందులో వరకట్నాలు తీసుకోవము అని వారినుండి ప్రమాణాలతీసుకోవడం, అట్టి యువకులకంటేకీ పది పెండ్లిండ్లకు తగ్గకుండా,ఒక్కొక్కజట్టుగా పిల్లలన్ను మాట్లాడి ఒకటిగా వివాహం చేయడం, కులతత్వాలు రాజకీయంగాగూడా తేలానికి అనర్థదాయకాలైయున్నాయి కాబట్టి మున్ముందు పెద్దతెగలకు సంబంధించిన రెడ్లు, కమ్మవార్లమధ్య అంతర్వివాహాలు ఒక్కొక్కజట్టుగా జరపడము వున్నట్టయితే ఈ వరకట్నాలబాధ తగ్గడం, అంతర్యాత్రా వివాహాలు ప్రబలడంగూడా జరుగుతుంది. మరియు వరకట్నాలు చెల్లించేదానికంటే బుద్ధి కుశలతగల యువకులను కరాయికేశాలకు పంపి ప్రోత్సహించి, ఆ సహాయపడ్డ వారిపిల్లలకే వివాహం చేసుకొనేట్టు చేయడంగూడా బాగుంటుంది.

వివాహాలు పల్లెటూళ్లలో జరగడంవల్ల ఇరుపక్షాలవా ఎక్కువ ఖర్చులు భరించడం, బంధుమిత్రులు ప్రయాణసౌకర్యాలులేక బాధపడడం జరుగుతున్నది. అట్లుగాకుండా నెల్లూరులో వివాహాలకుగా ఒక పెద్ద సత్రాన్ని నిర్మించి ఎక్కువమంది సమావేశంకావడానికి ఒక పెద్ద హాలు, భోజనాలకు, వంటలకు తగు వసతి. వంటకవసరమైన పాత్రసామానులు, జమఖానాలు, చాపలు వగైరా అన్నిసామానులు ఇంటినుండితెచ్చుకోవకుండా అన్నివిధాల సౌకర్యములు సమకూర్చినట్లయితే ఎన్నో విధాలసంఘాలకు మేలుచేసినట్లవుతుంది. ధనవంతులైన దాతలను ప్రోత్సాహపరచి ఈ కార్యంచేయుడంగూడా అత్యంతఅవసరం.

శిరా శేఱుగోపాలస్వామి ధర్మకర్త శేయిప్పుడు నిర్మించబోవు మంటపమేగాక పై వసతులు, సౌకర్యాలు కల్పించగల్గితే పుణ్యమే! అట్లయ్యేట్టుంటే ఇప్పుడుండే అరటితోట, సత్రమునకు లేరాస్తువుండే భారీప్రదేశాలు అమ్మకానికి వచ్చివున్నదికాబట్టి, అందులోనుండి అవసరప్రదేశాన్ని తీసుకొని, పై వసతులు కల్పించడం అవసరంగా కనుపిస్తుంది.

—

జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు

(మొదటిపేజి తరువ)

మంత్రివర్గంలో చేరారు. ఆ పదవి విరమణానంతరం తిరుగా ఆ యునుపటి స్థానాన్నే పొందారన్నమాట.

జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడుగా గోపాలరెడ్డిగారు చేయవలసినపనులు చాలావున్నాయి. మున్ముందు కాంగ్రెసు అభిమానులందరిని సంఘటితపరచి, ఏకతాటిపైనడిపి, కాంగ్రెసు కోల్పోయిన ప్రతిష్టను పునరుజ్జీవింప చేయవలసివుంది. కాంగ్రెసువాదులు కానివారు, పదవుల భద్రతకుగుద్దులుగూడా జేయని కార్యార్థులు ఇటీవల జిల్లాకాంగ్రెసులో అధికమయ్యారు. కాంగ్రెసుఅంటే తెలియని, సంస్థయందు అభిమానంగాని, భక్తివిశ్వాసాలు గాని లేనివారు ప్రబలమై యున్నారు. ఆ లాటివాటన్నిటిని వెంటనే సరిదిద్దవలసివుంది.

జిల్లా మెట్టతాలూకాలైన దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కందుకూరు ప్రాంతాలకు కృష్ణాపెన్నారు ప్రాజెక్టు ఏమాత్రంభుపకరించదు. అందువల్ల ఆ ప్రాంతంలో కృష్ణాపెన్నారు ప్రాజెక్టు ఎంతో వ్యతిరేకతవుంది. కృష్ణాపెన్నారును వెనకకుపెట్టి నందికొండ నిర్మించాలనే ఆందోళన ఎక్కువగావుంది. కావునజిల్లా కాంగ్రెస్ సంఘంఆమెట్టతాలూకాలకు వుపయుక్తంగాగల నీటిపథకాలవిషయంలో గూడా పరిశీలన జరిపించి, ప్రభుత్వం దానినిగూడా అమలు జరుపుటకు ప్రయత్నించవలసివుంటుంది.

నెల్లూరుతాలూకా కాంగ్రెస్ పునర్నిర్మాణము

—

నెల్లూరుతాలూకా కాంగ్రెసును పునర్నిర్మించుటకు సమావేశం 1-6-52 తేది సా॥ 5 గంటలకు మా ఇంటివద్ద జరుగును. సభ్యులు, ఆహ్వానితులు రాగోరెదను.

—వెన్నెలకంటి రాఘవయ్య.
కార్యదర్శి, జి॥ కా॥ సం.

పెన్న 21 అ॥

23 తేది పెన్న ప్రవాహం 12 అడుగులకు తగ్గిపోయి. తిరుగా ఈరోజు (24 తేది) 21 అడుగులకు హెచ్చింది. ఇంకా నీళ్లు యెక్కువవుతున్నాయి. ——

కాంగ్రెసు శాసనసభ్యులు, ఇతరకజీలరైతులు, ప్రతిమాసంలో కొంతకాలం సంచారంచేసి ప్రజల నుండి చెడ్డలు తెలుసుకొని, ప్రజలతో సన్నిహితసంబంధం కలిగియుండవలసినగావలెనే తెలుపబడెను.

అన్నిటికంటే ముఖ్యంగా కమ్యూనిస్టుల దుష్ప్రచారాన్ని అరికట్టి, వారి ప్రమాదమ్నుండి జిల్లాను రక్షించవలసివుంది. దీనికి జిల్లా కాంగ్రెసు ప్రత్యేకశాఖను నెలకొల్పి, విద్యాధికులైనవారిని గౌరవవేతనంతో ఒకరిద్దరిని నియమించి కరపత్రాలు, ప్రచారంవగైరా కార్యక్రమాలు చురుకుగా కొనసాగించవలసివుంది. రైతుల అవసరాలు, కార్మికుల కోర్కెలు వగైరా విషయాల్లోగూడా తీరే పనిచేయుటకు వీలుంటుంది. —మా. రా. వి.

పెళ్లికట్నం రూ 88 లు

కాటూరులదిన్నె శ్రీ మారంరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారికి, జమ్మలపాలెం శ్రీ పూండ్ల నారాయణరెడ్డిగారి కుమార్తె శ్రీమతి సుగుణకు, 14 తేది నెల్లూరులో జరిగిన వివాహ సమయంలో చంద్రశేఖరరెడ్డిగారు రూ 58 లు.

• • •

నార్తురాజుపాలెం శ్రీ పాలిచర్ల రామిరెడ్డిగారి కుమారుడు బలరామరెడ్డిగారికి, చెన్నారెడ్డి సుబ్బరామరెడ్డిగారి కుమార్తె మంజులకు 15 తేది జరిగిన వివాహసందర్భంలో వధూవరుల తరఫున చెరి 15 రూపాయలు 'జమీన్ రైతు'కు విరాళమిచ్చి సాయపడినందులకు కృతజ్ఞులము. వధూవరులకు భగవంతుడు సర్వమంగళములు రక్షించుగాక.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగు ఎడిటరు.

House For Sale

Door No. 69, Ward No. 17.
Trunk Road— Nellore.

* * *

Terraced building :: 22 Ankanams,
Whole site :: 40 „

For particulars:-
Door No. 167, Ward No. 18,
Adyakshamvari Street,
NELLORE.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్

19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు 4. ఫోను నెం 85254 వు.

బ్రాంచి:- 7, పారంగపాణి కోవిలమాడవీధి – కుంభకోణము.

అన్ని మందులషాపులలోను దొరుకును

నెల్లూరుజిల్లాకు తుపాను దెబ్బ

14 పదున్ల వర్షం—వేలసంఖ్యలో పశువుల చావు—ఇల్లుబడి ఒక స్త్రీ మరణం—ఎలక్ట్రిసిటీ, నీటి సరఫరాకు అంతరాయం రైళ్ల రాక పోకల నిలుపుదల—ఏటికి 18 అడుగుల నీరు

16 తేదినుండి మేఘావృతమై, కొద్దికొద్ది వర్షంతోవుండిన నెల్లూరు, తక్కిన తాలూకాలు 21, 22 తేదులలో తుపానుకు గురియయ్యాయి. 19 తేదినుండి మొత్తం సుమారు 14 పదున్లవర్షం కురిసింది. 22 తేది 50 మైళ్ళ వేగంతో వీస్తున్నగాలితో వర్షంగూడా పడింది. నెల్లూరుటౌనులో ఎలక్ట్రిక్ తీగలుతెగి, అనేకచెట్లుపడిపోయి దాదాపు 35 గంటల విద్యుత్సరఫరా ఆగిపోయింది. 24 గంటలసేపు మంచినీటిసప్లయి పోయింది. టౌనులో, చుట్టుపక్క గ్రామాలలో చనిపోయిన పశువులసంఖ్య వేలలో వుంటుంది. టౌనులో యిల్లుబడి ఒక స్త్రీ అసువులు గోల్పోయింది.

'జనవాణి రైతు' ఆస్థానసిద్ధాంతి నిమ్మగడ్డ శాస్త్రి తపస్సు నిజమైనదంటే, శంకరమఠములో తమ వరుణజపం ఫలించిందని అధిపతులు ప్రకటించుకుంటుంటే, మధ్యలో రాజాజీ ప్రార్థనలు ఫలవంతమైనవని కొందరంటున్నారు. ఎలాగైతేనేమి? తుపానైనా మంచివర్షం కురిసింది, నేలం చల్లబడ్డది, చెరువులు నిండాయి.

14 పదున్లవర్షం

19 తేది మొదలు 23 తేది సాయంకాలం వరకు సుమారు 14 పదున్లవర్షం కురిసింది. పెన్న ఆనకట్టవద్ద పి. డబ్ల్యు. డి. వారి లెక్కప్రకారము వివరం:-

19 తేది	...	0.45 అం
20 ,,	...	0.08 ,,
21 ,,	...	1.15 ,,
22 ,,	...	5.73 ,,
23 ఉ॥ 8 గం	...	3.70 ,,
మొత్తం		11.11 అం

22 తేది వుదయంనుండి సాయంకాలంవరకు గూడా మంచివర్షమే కురిసింది. వర్షంకంటే గూడా గాలివుధృతం ఎక్కువగా వుండినది. వాతావరణ శాస్త్రజ్ఞుల లెక్కప్రకారం గాలివేగం 60 మైళ్లకుపైగా వుండినదట. 19 తేదినుండి కేవలం చెదురుగా వర్షం కురుస్తుండినది, 21 తేది సాయంకాలంనుండి గాలివానగా మారింది.

జిల్లాఅంతావర్షం

మాకు తెలుస్తున్న వార్తలనుబట్టి మద్రాసునుండి ఒంగోలువరకు తుపానుతాకిడి ఎక్కువ వుండినదని, ఆకర్యాత వర్షంమాత్రమే వుండినదని తెలుస్తున్నది. కందుకూరు, ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు, రాపూరు తాలూకాలలోగూడా మంచివర్షం కురిసినట్లు తెలుస్తున్నది. యింత కంటే ఎక్కువవర్షం కురిసివుంటే చెరువులు తెగిపొయ్యేవని, యిప్పుడన్ని చెరువులు నిండా యని తెలుస్తున్నది. కర్ని, పొదిలి, కనిగిరి, కావలి వగైరా తాలూకాలలోగూడా మంచివర్షం కురిసిందట.

ఇతరప్రాంతాలు

ఒక్క నెల్లూరుజిల్లాలోనే గాక పడమర 85 మైళ్లవరకూ, అంటే రాయలసీమలోగూడా వర్షం కురిసినట్లు తెలుస్తున్నది. చిత్తూరుజిల్లా ఏరువాకలోగూడా వర్షం పడినట్లు చెప్తున్నారు. కడప జిల్లా బద్వేలు, మంటపంపల్లె ప్రాంతాలలో గూడా మంచివర్షమే పడింది. కర్నూలులో గూడా 7 పదున్ల వర్షంకురిసింది.

ఏటికినీరు

పెన్నకు 22 తేది వుదయం నీరు వచ్చింది. 23 తేది సాయంకాలం 15 అడుగులుండి, రాత్రి 1 గంటకు 18½ అడుగులు, అంటే ఆనకట్టపైన 8½ అడుగుల నీళ్ళువచ్చాయి. 28 తేది వుదయం 17 అడుగులుతగ్గింది. నేడు మళ్లీ పెరిగింది.

ఏట్లోవుండిన స్టీములాంచి మునిగిపోయింది. దానికిపట్టే కదలకుమాత్రం లంగరు తెగలేదు. నిర్మాణంలోవుండిన పెన్న వంతెన పరికరాలన్నీ మునిగిపోయ్యాయి. నష్టమెంతవుంటేది చెప్పలేమంటున్నారు ఆ అధికార్లు.

ఎలక్ట్రిసిటీలేదు

టౌనులో చాలచెట్లు పడిపొయ్యాయి. చిన్న చిన్న పూరిపాకలన్నీ నీటిలో తేలుతున్నాయి. చెట్లుపడడం, గాలివుధృతం వీటివల్ల ఎలక్ట్రిసిటీతీగలు చాలచోట్లతెగి క్రిందపడడం; వడుగుపాడులో థర్మల్ స్టేషన్ ఇంజన్లు నీటిలోమునిగివడంవల్ల 22 తేది వేకువజామున గంటలనుండి, 23 మధ్యాహ్నం 3½ వరకు, అంటే దాదాపు 36 గంటలు టౌనుకు గూడాను లైటుగ్గురంటులకు విద్యుత్ సరఫరాలేకపోయింది.

విద్యుచ్ఛక్తిలేనందువల్లనే 22 తేది మధ్యాహ్నంనుండి 23 సాయంకాలంవరకు మంచినీటి సరఫరాగూడా నిల్చిపోయింది.

పశువులనష్టం

నెల్లూరునుంచి టోలుకూరు, ముత్తుకూరు, పొదలకూరు వగైరా రోడ్లలో పశువులు విపరీతంగా చచ్చిపోయ్యాయి. టవున్, పల్లెల్లో చాలా పశువులు నష్టమయ్యాయి. మేము వింటున్న సమాచారాన్నిబట్టి పశువులనష్టం వేలసంఖ్యమించినట్లు తెలుస్తున్నది. గొర్రెలు వగైరా సన్నజీవుల నష్టంగూడా విపరీతంగావుంటుంది.

ఇల్లుకూలి స్త్రీ మరణం

టవునులో, చుట్టుపట్లగూడా చాల పూరియిండ్లు కూలిపోయ్యాయి. దర్గామిట్టలో ఇల్లు కూలినందువల్ల పి. వి. యం. మైనాక్కలమ్మ అనే వ్యక్తి హాస్పిటల్లో చేర్చగా ఆ సాయంకాలమే మరణించింది. పత్తేఖాన్ పేటలోగూడా ఇదేవిధంగా ఇల్లుపడి ఆనం రామమ్మకుగూడా దెబ్బతగిలిందట.

నెల్లూరులో ఎక్కువభాగం పరిశ్రమలన్నిటిని కృతకృత్యంగా వ్యతిరేకించింది. క్యాంప్ సమీపంలోని ఎక్కువభాగం నీటిమయమైపోయింది.

ఈరోజు మధ్యాహ్నం కొద్దిగా ఎండకాచి సాయంకాలంతిరిగి ఆకాశం మబ్బుతోవుంది.

రైళ్లకు ఆటంకం

సూళ్ళూరుపేటవద్ద కాళంగినది రైల్వేలైనుపై పొర్లుతున్నందున, కట్ట తెగివుంటుందనే అనుమానంతో 21, 22, 23 తేదులలో రైళ్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఈరోజురాత్రి మద్రాసునుంచి వచ్చే మెయిలు, మద్రాసుకు పోయే మెయిల్లతో రైళ్ల రాకపోకలు మామూలుగా సాగుతున్నవి.

—— —మా. వి.

> **దర్శితాలాగా**
>
> **కరువుబాధితుల మహాసభ**
>
> 1—6—52 తేది దర్శిలో జరుగును. రైతుకూలి పార్టీనాయకులు తిమ్మారెడ్డి, శ్రీమతి భారతిదేవిగారలువత్తురు.
>
> —మహానందరావు.

ఒకేరోజు నాలుగు ఆత్మహత్యలు

18 తేది నెల్లూరులో వరుసగా నాలుగు ఆత్మహత్యలు జరిగాయి. రైలుక్రిందపడి ఇద్దరు, వురిపోసుకుని ఒక ఆడమనిషి, తుపాకి కాల్పుతో ఒకరు మరణించారు.

18 తేది వుదయం 8.45 గంటలకు టి. డి. సి. ఆఫీసుకు ఎదు. రఘురామయ్య అనే రిజర్వు పోలీస్ కానిస్టేబుల్ సంత్రీ డ్యూటీకివచ్చాడు. కూడావుండిన మరొక కానిస్టేబుల్ రాత్రి ఇతనికిచ్చి బాడ్డీకివెళ్లుతుకుపోయి, నీరు పట్టుకుంటుండగా తుపాకికాల్పు వినబడిందట. వెంటనే వచ్చిచూడగా రఘురామయ్య కాల్చుకుని చనిపోయి వున్నాడట. చనిపోయిన రఘురామయ్యకు వివాహమై సంవత్సరంగూడా కాలేదట.

రఘురామయ్య స్నేహితుడు జార్జి అనే మరొక రిజర్వు కానిస్టేబుల్ ఆరోజు మధ్యాహ్నం 2.30 కు వుత్తరంగాపోయే ప్యాసింజరుక్రింద ఫ్లాట్ స్టేషన్‌కు దక్షిణంగాపడి చనిపోయాడు. ఇతనికి యిద్దరు బిడ్డలు.

ఈ యిద్దరు కానిస్టేబుల్స్ ఆత్మహత్యకు కారణం, అంతకు ముందురోజురాత్రి యిద్దరూ టి. డి. సి. ఆఫీసు మెట్లవద్ద పెంట్రీకి వెళ్తుండగా, కాని డి. యస్. పి. పోలీసుపట్ల డ్యూటీలోలేకుండా ఎక్కడికో పోతున్నారని, అందువల్ల డి. యస్. పి. ఏమిచేస్తాడో, నౌకరి పోతుందేమోననే భయంతో, అవమానముతో ఆత్మహత్యకు ఒడిగట్టివుంటారని వూహింపబడుతున్నది. ఉదయం రఘురామయ్య ఆత్మహత్య చేసుకొన్నదిమాచి, జార్జి మధ్యాహ్నం రైలుక్రిందపడ్డట్లుగా కనబడుతుంది.

18 తేది మధ్యాహ్నం 4 గంటలకు వనాలు పేట పోలీస్‌లైన్లలో, కానిస్టేబుల్ శాసు భార్య వదినా వురిపోసుకుని చనిపోయింది. ఆమెకు ఏమి కష్టం వచ్చిందో ఇంకా తెలియదు. ఇది హత్యా, ఆత్మహత్యా అనే విషయం పోలీసు దర్యాప్తులోనే తెలుస్తున్నది.

ఆరోజు వుదయమే వారద్దేషన్ ఫొటర్ సిగ్నల్ దగ్గర ఒకమనిషి బడిపోయివుండి వాడు. అతనివివరాలింకా తెలియరాలేదు. రైలుక్రింద పడ్డట్లు వుండవచ్చునని అనుకుంటున్నారు. పోలీసులు పోస్టుమార్టం పరీక్షకు పంపించారు. —మా. వి.

నెల్లూరు ముచ్చట్లు

—— విమర్శకుడు ——

కలెక్టరుమార్పు

సి. రాం. రామకృష్ణ, ఐ. సి. యస్. గారిని రాయలసీమ కరువు డిప్యుటీకమీషనర్ గామార్చి, వారికి బదులుగా కందుకూరువిన్యాడిషనల్ ఆఫీసరుగావుండిన సి. వి. చలపతి మొదలియార్ గారిని నెల్లూరు కలెక్టరుగా నియమించారు.

రామకృష్ణగారు పేరుకైనా మంచి స్ట్రిక్టు ఆఫీసరు ఒకరనిపించుకున్నా, క్రింద అధికార్లమీద ఆధారపడకుండా, తన స్వంత బుద్ధిబలం, అంతరాత్మ చెప్పినట్లునడచి జిల్లా పరిపాలనను ఒక అదుపు ఆజ్ఞలలోకి తెచ్చినవాడు. లంచగొండి అధికారులు భయపడిపోయినారు. తమిళ దేశస్థుడైనా తెలుగు చక్కగా తెలుసు. తెలుగులో చెప్పుకుంటే సమగ్రంగా వినేవాడు. తెలుగులో సమాధానం చెప్పేవాడు. ఆయన నిజాయితీకి ఒక్క నిదర్శనం:- గబ్బిలాం నెల్లూరు టవునుకు వచ్చినప్పుడు తనకు కావాలంటే నారాయణరావుకంటివారిచేతులో ఒక్కమాట వ్రాసే మంచిదక్కిన ప్రజలందరినీ తెల్లవారి ప్రోత్సాహమిచ్చిన పరిస్థితి యిచ్చిన వారికి యెందుకు? ఆ పెద్దమనిషి ఆ రాత్రిపూట రెడ్డి పేచీలు ఆపకుండా విని సమాధానం అనుభవించిన శ్రద్ధ వుంచి తన సంజాయిషీ వినిపించి నారాయణ ఆలాచేశాడు.

కర్సీసు పోయినతర్వాత మంచి అధికారిగా పేరుపొందాడు. రామకృష్ణగారు కలెక్టరుగా పనిచేసినకాలం, అన్ని విషయాల్లో తృప్తికరమైనపట్టు అంతా ఆయన కాలంలోనే ఆ తృప్తి క్రమంగా పీల్లెట్టుకుపోయింది.

మొదలియార్ గారు కడప వాసి. కర్నూలులో కలెక్టరుగాగూడా వున్నారు. వీరిపాలనసుగూర్చి అప్పుడేవిమర్శలు బైలుదేరాయి. విచారించండి. 21 తేది తుఫానుకాండలో ఛార్జి తీసుకున్నారు. 22, 23 తేదులలో పెద్దలు మంచిఅన్నట్లు 14 పదునుల వర్షం కురిపించాడు; 17 అడుగుల ఏరు పారిస్తున్నాడు. భూమి చల్లబడింది. వేల కొలది పశువులు చచ్చినా, లక్షలకొలది పశువులకు త్రాగడానికి నీరు, తినడానికిపచ్చిక లభ్యం కానున్నది.

కావున కొత్త కలెక్టరు పాదం పెట్టడంతోటే, తుపాను—వర్షము, రెండూ సుఖదుఃఖాలమాదిరి మిశ్రమంగా ప్రాప్తించినవి. ఇది వారి పరిపాలనకు సూచికంగా వుంటుందేమోచూస్తాం?

మా కలము అర్పణంచేసుకోనివుంటే మల యప్ప, రామకృష్ణగారలసాలనను అభినందించినట్లే, మొదలియార్ గారి పాలనసుగూర్చి గూడా అభినందించే ప్రాప్తం కల్గాలని, భగవంతుని ప్రార్థిస్తున్నాము.

క్రీ అప్పుడ్వాలాకట్టలున్న దఫేదారును మాత్రం దగ్గరకేర్పరచకైని మా భక్తి పూర్వకమైన సలహా. నమస్తే!

టౌను కాంగ్రెస్ సమావేశం

టౌను కాంగ్రెస్ కమిటీని విస్తరించుటకు కాంగ్రెసువాదుల సమావేశం 25—5—52 తేది సా॥ 5 గంటలకు మాయింటిలో జరుగును. పాతకాంగ్రెస్ వాదులందరూ తప్పకరావలెను.

— వెన్నెలకంటి రాఘవయ్య.

కుష్టు — బొల్లి

వగైరా మేహమర్మలు — సెగ — సవాయి
వ్యాధులకు గ్యారంటీ చికిత్స.
క్యాటలాగు ఉచితం.
జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]
"ఆయుర్వేదాశ్రమము"
గోపాలపురం :: తూర్పుగోదావరి.

యోగ రత్నాకరము

ఆయుర్వేదశాస్త్రములలో యోగ రత్నాకరము చదువదగినది
వ్రాథమ — ద్వితీయసంపుటములు రు 13/-
ఖర్చులు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
ఉండవాని వీధి — నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు నిర్దుష్టముగా తయారు
చేయబడి యున్నవి. కేవలి ఆర్డరు యిచ్చి
వెంటనే పొందవచ్చును.

నా ఉత్తరదేశయాత్ర ★★★

చూడదగిన హైదరాబాద్

గతవారం హైదరాబాదులోని సాలార్‌జంగ్ వస్తుప్రదర్శనశాలనుగూర్చి, ఉత్తరదేశయాత్ర గావిస్తున్న కృష్ణమూర్తిగారు వ్రాశారు. ఈ వారం హైదరాబాదులోని ఇతర చూడదగిన విశేషాలనుగూర్చి వ్రాస్తున్నారు. వీరి ఉత్తరదేశ యాత్రావిశేషాలనుగూర్చి ప్రతివారం క్రమంగా వ్యాసాలు వెలువడుతూ వుంటాయి.

సం॥ జ॥ వై.

ఎన్. యస్. కృష్ణమూర్తి
అడ్వొకేట్.

హైదరాబాదు నగరయుగ్మములో చూడతగినవి పెక్కు గలవు. ఈ నగరములమధ్య హుసేన్ సాగరమున్నది. దీనిగట్టు, ఈ రెండు నగరముల వాసులకు వ్యాహ్యాళికి వసతులున్న ఆ రామ స్థలము.

ఈ నగరములందు ప్రయాణముచేయుటకు గాంచదగిన వసతులలో ముఖ్యమైనవి రెండంతస్థుల గల బస్సులున్నవి. వీధులు విశాలమై, బాటసారులకు నడచిపోవుటకు సౌకర్యముగనున్నవి.

మా గృహస్థులగు శ్రీయుత డాక్టరు గోపాలస్వామిగారు, గృహవసతి నేర్పాటుచేసి గాక ఉద్యోగముమండి విరామించి తెలంగాణ కేసరిగా అతిథిసేవచేయుచు, జీవితధర్మమును వెరవేర్చు చున్నారు. సింహపురీయులపై అవ్యాజ ప్రేమవాత్సల్యములు చూపుచున్నారు.

గోల్కొండ ఖిల్లా చూడతగినది. కొండపై నీటివసతులు ఆధునిక ఇంజనీర్ల పను లను గేలిచేయును. సమానస్థలములలోనుండు నగరములందు నీటివసతుల పట్లపాటము సింహపురీయులకు సువిదితమే, అను భవసిద్ధము. గోల్కొండలో 300 సం॥ పూర్వము, నీరు 5 మైళ్లదూరమునందున్న 'దుర్గా' చెరువునుండి కాలువద్వారా తెప్పింపబడి ఖిల్లాలో ప్రవేశింప చేసిన వసతులనేకములు గలవు. ఇదిగాక నీటిని చిన్నకోనేరులో నింపి, ఏనుగుల రాటెంచి, వాటిచే నీటిని ప్రక్కనయుంచిన తొట్లలో వాడించిన పూదోటలకు ప్రసరింపజేయుచుండిరి. ఆధునిక మైర్ ఇంజనీరు తక్కువ బలముల ఉపకరించుటకు యెను సంశయములేదు.

కంచర్లగోపన్న (రామదాసు) ను శృంఖలా బద్ధునిజేసిన కారాగారము, రాజభవనమునకు దగ్గరగా యున్నది. ఒక పెద్ద గుహవంటిది, భోజనమును చేయుట, తప్పనందుండు రంధ్రము నుండి లోనికి పడవేయుచుండిరి.

కాలహరణమునకై, రామదాసు, రామ నామస్మరణకేగాక, కారాగార భిత్తికలపై శ్రీరామకందాయుకన, ఈతిర చిత్రములను రాతిపై చెక్కినట్లు తెలియుచున్నది. ప్రతి శిల యొక్క మూర్తులకు మూలకారణము, ప్రతిభా శక్తి మనస్సునందున్న ఆవేదన. రామదాసు సంపూర్ణ అష్టలితభక్తి, ప్రపత్తులు ఇట్లు వ్యక్తమయ్యెంది, ఈనాటికిని కారాగారకుడ్యములపై సజీవముగాయున్నవి.

రాజభవనము కొండపై కేంద్రస్థలమున యున్నది. సమీపమున కాళికాదేవి వెలసియున్నది. ఈనాటికిని నవరాత్రముల పూజ, పుర్సవములు జరుగుచుండును. ఈకొండ మొదలున ప్రవేశద్వారమునొద్ద ఒకగొప్ప ఆర్చిద్వారము (Archway) యున్నది. దీనిక్రింద నిలుచబడి, చిన్న కరతాళముగావించిన ఆశబ్దము 4, 5 ఫర్లాంగుల దూరమునున్న రాజభవనమునకు పెద్దధ్వనిగా వినబడును. అట్లే, రాజభవనమున చప్పట్లుచరచిన, క్రిందద్వారమునకు బిగ్గరగా వినబడును. శబ్దశాస్త్ర వ్యక్తీకరణము ఆధునిక శాస్త్రజ్ఞులు పరిశోధింపవలసిన విషయము.

ఇంతియగాక రాజు ఈభవనముపై ఆరాము ప్రదేశమున సాయంకాలమున ఆసీనుడైయుండ, ఈకొండకు 2, 3 మైళ్లదూరమున రాజనర్తకి యొక్క, తనభవనమున గానము గావించుచుండిన, రాజు ఆపాట మాధుర్యమును ఆస్వాదించి ఆనందించుచుండెడి యేర్పాట్లు చేయబడి యుండెను.

కలుగచేస్తున్న యీ క్రింది అధికార ప్రకటనయాస్త్రీ యిది కలిగించుకుంది!

"సోవియట్ సహాయముతోనే చైనా పునర్నిర్మాణ కార్యక్రమమునకు అర్హతగానున్నది. సంధిప్రకారం చైనా కు ఆర్థిక సహాయం చేసి, పారిశ్రామికాభివృద్ధి సాధింపజేసి, రాష్ట్ర నిర్మాణమునకు రష్యా యెంతగానో తోడ్పడింది. విద్యా, వ్యవసాయరంగాలలో, రష్యా పద్ధతులు చైనాకు యెంతగానో ఉపయోగపడ్డాయి. ఉత్పత్తిని పెంచుకుంటూ, విరామము (అవసరాలకు) తగ్గించుకుంటూ రష్యా పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. చైనా కూడ యీ రష్యా అడుగుజాడల నడవటమే ఉత్తమము"

సోవియట్ సర్దారులు, విధానాలు చైనాకై యెలా ప్రతిబింబిస్తాయో దీనివల్ల వ్యక్తం కాకపోదా? ఆయినా యీ విధానానికి కండ్లు మూసుకోవటమేనా.

చైనా ప్రధాని చౌ-ఎన్-లై-యిచ్చిన చైనా సంస్థానోత్సవ సందర్భంలో మాట్లాడుతూ అన్న మాటలుకూడా యిదే అభిప్రాయాన్నే బలపరుస్తాయి!

"సోవియట్ ప్రజలు, ప్రభుత్వముకూడ, చైనా ప్రజల స్వాతంత్ర్యోద్యమ విజయానికి యెన్నో కార్యాచరణలు తోడ్పడ్డాయి."

—పీపుల్సుచైనా, 15.

** ** **

సహాయం చేసేవారు, ప్రతిఫలరహితంగానే చేస్తున్నారా? అసలే మీ మాంస వృంది, ఏం జరిగినా సరే సహాయముకోసం కోరుకోకూడదనీ, దానివల్ల ఆ మైత్రి నైతికంగా కట్టుబడి వుండవలసివస్తుందనీ ఆని ఇండియాకు "హెచ్చరికలు" చేసేవారు చైనాకు రష్యా చేస్తున్న సహాయమునకూడా అలాంటి "కట్టుబాటు"కే దారితీయునని యేల ఊహించలేకపోయారు? ఊహించలేకపోవటం గాదది. బుద్ధిపూర్వకముగ 'కప్పిపుచ్చడమే'నని మా అభిప్రాయం!

ఒకవంక మేము రష్యానుండి పాఠం నేర్చుకున్నాం. రష్యా అడుగుజాడల్లో మేము నడచాము, అని ప్రధానిదగ్గరనుండి చైనీయులు అంటున్నా, చైనా రష్యాప్రభావంలో పడిపోలేదనీ, పైపెచ్చు రష్యాపైనే చైనాప్రభావం పనిచేస్తుందనీ త్రికరణశుద్ధిగా చెప్పటం సాహసంగానే యేమీలేదు?

** ** **

చైనా ఛైర్మన్ మావో సేటుంగ్ స్టాలిన్‌కు ఫిబ్రవరి 12 తేదిన పంపినతంతిలో సోవియట్ స్నేహానికి, సహాయానికి భక్తివిశ్వాసాలతో కూడిన కృతజ్ఞతను gratitwde (పెద్దలయెడ పిన్నలకున్నట్లుగా) తెలియజేశారు.

ఆతంతికి సమాధానంగా మార్షల్ స్టాలిన్ పెద్దలు పిన్నలకు సలహాపూర్వకంగా ఆదేశించినట్లుగా అభినందిస్తూ పెద్దవాడిమాటను ఇక ధాటకుండా 'ఇకముందుకూడ చైనా రష్యాతో కలసియుండుగాక!' అనేధోరణిలో చైనా అను సరణను అపేక్షించారు. (Wish further collaboration)

స్టాలిన్ తంతితో బద్ధిపంపెట్టినాది తమ్ముడికి దరి చైనాకు ద్వితీయస్థానం ఖచ్చితమైపోయింది. కాని దీన్ని కప్పిపుచ్చి 'రష్యామీదనే చైనా ప్రభావం వుంటుంది' అంటాడు మిస్టర్ రావ్.

** ** **

స్వాతంత్ర్యపోరాట విజయానికై రష్యా చేసిన సహాయానికి, తదనంతరం ఆర్థికాభ్యుదయానికై ధనము, యంత్రములు, టెక్నీషియన్లు పంపుతూ చేసిన మేలుకు, కృతజ్ఞతాన్ని కూడ చైనా రష్యాననుసరించుటకూన్నదిగాని అమెరికా సహాయానికిలాగే ఇండియామాత్రం అలాంటి కాలియువినయోగించదగినది కాదు.

★ ఇష్టాగోష్ఠి ★

(3 వ పేజీకొరవ)

పలవిధాలుచేర్చి వ్యాఖ్యానించారు!

కాగ మరొక్కరూ ఒక చైనాపై రష్యా ప్రభావం యెంతగానో పనిచేస్తున్నదని చైనీయులే అంటున్నారు.

** ** **

సోవియట్-చైనా మైత్రీ సంధి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో చైనా ప్రభుత్వం

కొకర్ల
కామాక్షయ్యగారి పక్షవాతనివారణిడిపో

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, గుండ్రివాతం, నరాల బలహీనత, తిమ్మిర్లు వగైరాలకు గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కు గల లేబిలువుండనిది కొనకండి. వ్యాధి వివరముల తెలుపుటకు - యింటికి మనమించిన ప్రతిసంచముతో తెలుపుదు—
ఒక వారముకు ఔషధము రు 7-0-0 ల ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
"ఆయుర్వేదభేషజ" - "వైద్యవిశారద" "కవిరాజ్" కొకర్ల వెంకటప్పయ్య.
పక్షవాత నివారణిడిపో (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీసనరు - 222 కొకర్లవారివీధి - నెల్లూరు



మహాత్రిఫలాది
తైలము
రక్తపోటు,
విద్రాభంగము - శిరోభ్రమ,
మనోదౌర్బల్యములకు
★
కల్పాశ్రమము
నెల్లూరు.



స్వరాజ్యయోధులకు భూదానం

నెల్లూరుజిల్లా రాజకీయబాధితుల మహాసభ

11 తేది శ్రీమాన్ లక్ష్మయ్యగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ ఇంటూరి కృష్ణారావు, ఖాజా మొహిద్దీన్ ప్రభృతులు ఉపన్యసించిన తర్వాత, ప్రతిఫలాపేక్ష లేకుండా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యోధులను చుల్కనగా భావిస్తున్న 'ఆంధ్రప్రభ' సంపాదకుని చర్యను ఖండిస్తూ, రాజకీయ బాధితులకు భూములపంపకం నిమిత్తం ప్రత్యేక ప్రణాళికను పురస్కరించుకొని, యిదివరకే స్వాధీనమైవున్న భూములను సైతం ఆక్రమించుకోమని కొన్ని పార్టీలవారు ప్రోత్సహిస్తున్నారని, ప్రభుత్వం అలాటివి జరుగకుండా జాగ్రత్తవహించాలని; రాజకీయబాధితుల సంఘముచే గుర్తింపబడి, భూములు మంజూరుగాని వారి విషయం శ్రద్ధవహించి వారికి వెంటనే భూములిప్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ; ఇటీవల పాత స్వరాజ్యయోధులు కాంగ్రెసుకు దూరంగావడమే యెన్నికలలో పరాజయమునకు కారణమని, అందువల్ల కాంగ్రెసు పునర్నిర్మాణంలో వారికి, అవకాశం కలుగజేసి, సంస్థను పటిష్టంచేయాలని తీర్మానించారు. ఈ జిల్లాలో రాజకీయబాధితులకు భూముల స్వాధీనంవిషయంలో జరుగుతున్న ఇబ్బందులను తొలగించుటకు దొమ్మా శేషరెడ్డిగారు యిప్పటి కలెక్టరుగారికి రాయబారం పోవుటకు కూడా తీర్మానించిరి.

చిత్రజగత్

(2 వ పేజీ తరువాయి)

డి.యల్. వీరి సహకారాన్ని తీసుకోవడం అవసరమని భావిస్తున్నాము.

గురజాడ. మహాకవిమాత్రమే కాక, గొప్ప సంస్కర్త కూడా. సాంఘిక ప్రయోజనాన్ని సాధించడంలోను ప్రజల చైతన్యంమీదకి కళని కంచిలా ఉపయోగించిన మేధావి. ఒక మహాయుగానికి గోపుర ద్వారాన్ని తెరిచి తరించిన సార్థకజీవి ఆయన. అంతటివాడు రచించిన గ్రంథాన్ని చలనచిత్రంగా తియ్యడం సాహసమే అనిపించుకుంటుంది. దీన్ని చిత్రంగా తియ్యడానికి, కేవలం డబ్బు కాదు కావలసింది. మేధ కావాలి, మేధ!

ఇది నా అభిమాన నాటకం. మధురవాణి నా అభిమానపాత్ర. అన్నిపాత్రల్లోనూ గిరీశంపాత్రన్ని నేను యెంతో మెచ్చుకుంటాను. వీటివిషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా నేను కించపడుతాను, బాధపడతాను. నేనే చిత్రవధ అయిపోతున్నట్లు వ్యధపడతాను. 'నేను' అన్నది; ఒక్కడే నేనే కాదు ఆటువంటి 'నేను'లు ఆంధ్రలో కొన్ని కోట్లమంది ఉన్నారు.

డి. యల్. సాహసాన్ని మెచ్చుకుంటాను. మన సాహిత్యంపట్ల ఆయనకువున్న శ్రద్ధకి ఆనందిస్తాను. బాక్సాఫీసు నీ, మాస్‌నీ, క్లాస్‌నీ దృష్టిలోపెట్టుకుంటేమాత్రం చెడిపోతుంది. డి. యల్. వీటన్నిటికీ అతీతుడై నిలబడి కన్యాశుల్కాన్ని ఋజువుపరచకుండావుంటే నిండు హృదయంతో అందరూ అభినందిస్తారు.

★ ప్రశ్నోత్తరావళి ★

(2 వ పేజీ తరువాయి)

తర సినిమాలీవులకు యివ్వవలసిన బాకీలు రోజుజూడదంవల్ల, వాళ్ళ కష్టపడుతుంటా

బాలరాజ మహర్షిగారి ఓషధులు

పరిణామశూలలకు

ఆకుపత్రిగాడిద (కమూలముగా) తీసి 1/8 తులంయెత్తు ఉదయం, సాయంకాలం వేడినీళ్లతో కలిపి 15 రోజులు త్రాగిన యెంతటిలోగూడిన పరిణామశూలలుకూడా నెమ్మదగును.

ఉన్మాదము

కారుగొల్లి - కొండవీడు (గుంటూరు) కొండల్లో యున్నది. దాని యాకులు తొమ్మిదింటి రసమును, నిమ్మకాయరసముతో రంగరించి త్రాగేది. ఇట్లు తొమ్మిదిరోజులు చాలును. దినమునకు 1 పూటమాత్రము

యెక్కిళ్ళు

వెలగాకురసమును 1 తులం కంటున 9 పూటలు యిచ్చిన చాలును.

పచ్చకామెర్లు

తుమ్మ (పిచ్చుక) పువ్వుల చూర్ణము 5 గురిగింజల యెత్తు వేడినీళ్లతో ఇచ్చేది. 9 పూటలు చాలును.

శూలలు

రక్తచందనచూర్ణం, వేడి ఆవుపాలతో దినం 1కి రెండుపూటలు, 21 దినములు యిచ్చేది. పథ్యము గడ్డకూరలు - మాంసాహారము తనికిరావు. మోతాదు 1/8 తులము

ఉన్మాదావస్థకు

చందనబదనికను చూర్ణించి పూటకు ¼ తులం కంటున వాడవలెను.

ఎక్కడ తిరుగుతున్నాడో మరి! అడ్రస్ తెలీయదు. మళ్లీ మద్రాస్ వస్తేగా పిక్చర్ తియ్యడం. రామానందం లాగా. ఏ కలకత్తాకోపోయి తీస్తాడేమో!

• • •

పి. వి. వి. నారాయణ — నెల్లూరు

ప్ర: శివరావుతో నటిస్తూవచ్చిన కుర్రబాలసరస్వతి ఈమధ్య యే చిత్రాల్లోనూ లేదు. ఏమైపోయిందండీ?

ఉ: ఏమీ అయిపోలేదు. ప్రభాకరరావు గారి వల్ల రూపవతిలో హీరోయిన్ అయింది. అల్లాగని అందరూ ఆమెకు హీరోయిన్ ఛాన్సులు యిస్తారా? అటువంటి ఛాన్సులే రావాలనికోరడం మూర్ఖం. అందువల్లే బాలసరస్వతికి యీ మధ్య ఎక్కడా యింగేజిమెంట్సు లేకపోయాయి.

• • •

కె. యస్. సింగ్ — వెంకటగిరి

ప్ర: ఆదర్శంలో నటిస్తున్న రేవతి కొత్త నటియా? ఆమె ప్రథమచిత్రం ఏది?

ఉ: పరమానందయ్య శిష్యుల్లో ప్రథమంగా నటించిన హేమంతకుమారీ పేరు మీరు వినేవుంటారు. ఆ హేమంతకుమారి పర్యాయపదమే రేవతి. వైజయంతీ ఆరవ సాంఘిక చిత్రంలో హీరోయిన్ పాత్రని పోషించి రేవతి మాస్టారులో చేరుతున్నది. ప్రస్తుతం ఆదర్శంలోనూ, జూపిటర్ పిక్చర్సులోనూ ఆమె నటిస్తోంది.

నందికొండ ప్రాజెక్టు

మంత్రివద్దకు రాయబారం.

నందికొండ ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కోనూరి కన్నయ్య, గుర్రం మల్లయ్యగారలు 3-5-52 తేదీన మద్రాసులో శ్రీ యన్. జి. రంగాగారితోను, శ్రీ రామమూర్తిగారితోను నందికొండ ప్రాజెక్టు, సిద్ధేశ్వరము రిజర్వాయరు స్కీములగురించి సంప్రదించిరి. సిద్ధేశ్వరం రిజర్వాయరుక్రింద నందికొండ ప్రాజెక్టుకుకూడా నీరు సప్లయిచేయునట్లుగా ఆందోళనచేయవలయునని శ్రీ రంగాగారు సలహాయిచ్చిరి. 4-5-52 న తేదీన పై అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పి. తిమ్మారెడ్డి యమ్. యల్. ఏ., యస్. వెంకటయ్య యమ్. యల్. ఏ. గార్లతో కలసి మద్రాసు గవర్నమెంటు పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రిగారు శ్రీ యన్. రంగారెడ్డిగారిని కలుసుకొని నందికొండప్రాజెక్టు, సిద్ధేశ్వరం రిజర్వాయరు స్కీములను (Modified Krishna-Pennar Project) సత్వరమే పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిన ఆవశ్యకతనుగురించి తెలియపర్చిరి. మంత్రిగారిని నందికొండ డ్యామ్ స్థలమును స్వయంగా చూడవలయునని కోరిరి. నందికొండ ప్రాజెక్టు ఆహార ఉత్పత్తిలోను, విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలోను అన్నిప్రాజెక్టులకంటె ఉత్తమమైనదగుట, హైదరాబాదు ప్రభుత్వంతో మద్రాసు ప్రభుత్వమువారు, పూర్వపు ప్రభుత్వములకు సంబంధించిన నందికొండప్రాజెక్టును గురించి సంప్రదింపులు జరుపవలసినదిగా శ్రీ మంత్రిగారిని కోరిరి. —సి. ఇ.

జమీన్ రైతు చందా

సంవత్సరమునకు	6-8-0
అర్ధసంవత్సరమునకు	3-4-0
విడిప్రతి	0-2-0



డోంగ్రేగారి బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

స్థాపితము 1920

కుష్టు - బొల్లి

మఖరోగాది చికిత్సానిపుణులు

[illegible]

రెడ్డి & కో., [రిజిష్టర్డు.]

H.O. గోపాలపురం-(కొవ్వూరు తాలూకా జిల్లా)

[illegible]

బ్రాంచి:- కాపువీధి—నెల్లూరు

కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు – మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



[illegible]

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును పరిమళ రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

[illegible]

శ్రేష్ఠమైన, అత్యుత్తమమైన నబ్బులు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY

పేకమిషన్ సూచనలను అమలుపరచాలి

గూడూరు తాలూకా ఉపాధ్యాయుల విజ్ఞప్తి

గూడూరు తాలూకా ప్రాథమికోపాధ్యాయుల మహాసభ శ్రీ కింకరాల రాజకృష్ణయ్యగారి అధ్యక్షతన 3 వ తేది గూడూరులో జరిగింది. జిల్లా సంఘ కార్యదర్శి వావు వేంకటేశ్వరరావు గారు ఉపాధ్యాయులకోర్కల్ని విధులక్ష్యము గుర్తించేవరకు ఆందోళన జేయాలని, పేకమిషన్ సూచనలు ఉపాధ్యాయులకు సంబంధించినంత